

• కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న మహిళా సిబ్బంది









• కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలతో కలెక్టర్, తదితరులు

బతుకమ్మా.. బతుకమ్మా ఉయ్యాలో..


• కలెక్టరేట్‌లో మిన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు • ఆటపాటలతో హోరెత్తించిన మహిళా ఉద్యోగులు • గౌరీమాతకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు పూజలు



బాలసదన్‌లో చిన్నారుల బతుకమ్మ ఆట..







• కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న మహిళా సిబ్బంది

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 9: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఆటపాటలతో మహిళా ఉద్యోగులు హోరెత్తించారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్ తదితరులు గౌరీమాతకు పూజలు నిర్వహించారు. రంగురంగుల పూలతో ఆకట్టుకునే రీతిలో తయారు చేసిన బతుకమ్మలకు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు, యువతులు, మహిళలు బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ బతుకమ్మ ఆటపాటలతో ఆకట్టుకున్నారు. బతుకమ్మ ఆటపాటలతో సమీకృత కలెక్టరేట్ సముదాయం పండుగ వాతావరణం నెలకొంది. కలెక్టరేట్‌ను విద్యుత్ వెలుగులతో అందంగా అలంకరించారు. ఈ ఉత్సవాల్లో డీఆర్‌డీవో సాయాగౌడ్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రమణ్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో ప్రశాంత్, అలుక కిషన్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బాలరక్షా భవన్‌లో బతుకమ్మ వేడుకలు..

బాలరక్షా భవన్ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో నగరంలోని సుభాష్‌నగర్‌లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాలసదన్ చిన్నారులు, సిబ్బంది బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతిని, బతుకమ్మను ప్రపంచానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా బాలల పరిరక్షణ అధికారి చైతన్యకుమార్ అన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ విజయలక్ష్మి, చైల్డ్‌లైన్, రైల్వే చైల్డ్‌లైన్, బాలసదన్ సిబ్బంది, శిశుగృహ సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి

• కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 9: ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా డీఎస్సీ ఫలితాలను విడుదల చేయడంపై ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట నల్ల జెండాలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కనక ప్రసాద్, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు సరికెల పోశెట్టి మాట్లాడుతూ.. మాదిగలకు డీఎస్సీ ఫలితాల ద్వారా జరిగిన అన్యాయానికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నల్ల జెండాలతో నిరసన తెలపడం జరిగిందన్నారు. మూడు దశాబ్దాలుగా మందకృష్ణ మాదిగ నేతృత్వంలో రాజీలేని పోరాటం చేస్తున్నామని ఆగస్టు 1న సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణను అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని ఇచ్చిన తీర్పు ద్వారా న్యాయమైన పరిష్కారం లభించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమల్లోకి తీసుకువస్తామని చెప్పిన హామీకి కట్టుబడి వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా నాయకులు షైలారం బాలు, యమున, సత్తెక్క, సావిత్రి, పద్మ, భూమన్న, రాజేష్, ప్రవీణ్, మారుతి, ప్రభాకర్ పాల్గొన్నారు.

రుణాల పంపిణీలో లక్ష్యసాధనకు కృషి చేయాలి

• బ్యాంకర్ల సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 9: ఆయా రంగాలకు రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. ప్రత్యేకించి పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ మొదటి త్రైమాసిక సమావేశం నిర్వహించారు. 2024-25 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి గురించి బ్యాంకుల వారిగా సమీక్షించారు. రూ.2640 కోట్లు పంట రుణాలుగా అందించాలని లక్ష్యం కాగా రూ.1011.95 కోట్లు పంపిణీ చేసి 38.33 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని గడువు పూర్తయ్యేలోగా రైతులకు విరివిగా ఆర్థిక చేయూత అందించి పూర్తిస్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు అందరూ చొరవ చూపాలన్నారు. రబీలో రూ.1762.74 కోట్లు రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఖరీఫ్ సీజన్‌లో రూ.2437 కోట్ల రుణాలకు గాను రూ.1801.72 కోట్లు పంపిణీ చేసి 73.94 శాతం లక్ష్యాన్ని సాధించారని రబీ సీజన్‌లో రూ.1625.20 కోట్లకు గాను రూ.1545.65 కోట్లు పంపిణీ చేసి 95.11 శాతం లక్ష్యం సాధించడం జరిగిందన్నారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశుసంవర్ధక, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ తదితర శాఖలతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలను అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌బిఐ ఏజీఎం పృథ్వీ, డిఆర్‌డివో సాయాగౌడ్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ అశోక్ చవాన్, నాబార్డు ఏజీఎం ప్రవీణ్‌కుమార్, మెప్మా పీడీ రాజేందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అంకిత్

నూతన టీచర్లకు నియామక పత్రాలు

• సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా పత్రాలు అందుకున్న ఉపాధ్యాయులు



హైదరాబాద్‌కు బయలుదేరుతున్న నూతన ఉపాధ్యాయులు

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 9: డీఎస్సీ-2024లో ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియంలో సీఎం రేవంత్‌రెడ్డి నియామకపత్రాలను అందజేశారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు సంబంధించి 464 మంది నూతన టీచర్లకు సీఎం నియామక పత్రాలు అందజేశారు. బుధవారం ఉదయం ఎంపికైన అభ్యర్థులు నిజామాబాద్ పాత కలెక్టరేట్ నుంచి ప్రత్యేక బస్సులలో హైదరాబాద్ తరలివెళ్లారు. వీరిని నిజామాబాద్, కామారెడ్డిల డీఈవోలు దుర్గాప్రసాద్, రాజులు ప్రత్యేక బస్సులలో హైదరాబాద్‌కు పంపించారు. మొత్తం 601 పోస్టులకు గాను బుధవారం 464 మందికి నియామక ఉత్తర్వులను అందజేశారు. మిగిలిన అభ్యర్థులకు సంబంధించి కోర్టుకేసు ఉండటంతో వారికి పోస్టింగ్‌లపై ఉత్కంఠ నెలకొంది. కోర్టు కేసుల క్లియరెన్స్ తర్వాత వారికి నియామక ఉత్తర్వులు ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులకు త్వరలోనే వెబ్ ఆప్షన్లు ఇచ్చి పాఠశాలలను ఎంచుకునే అవకాశం కల్పించనున్నారు.

డీఈవో కార్యాలయానికి వచ్చిన అభ్యర్థులు

డీఎస్సీ-2024లో 1/1లో ఎంపికైన అభ్యర్థులకు సర్టిఫికెట్ల పరిశీలన అయినప్పటికీ వెబ్‌సైట్‌లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పెండింగ్‌లో ఉన్నట్లు చూపించడంతో పలువురు అభ్యర్థులు డీఈవో కార్యాలయానికి వచ్చారు. వెరిఫికేషన్ పెండింగ్ చూపడంతో తమకు ఉద్యోగాలు రాలేవని అభ్యర్థులు వాపోయారు. వీరికి పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పొద్దుటూరి మోహన్‌రెడ్డి బాసటగా నిలిచి విద్యాశాఖ అధికారులతో మాట్లాడారు. వెరిఫికేషన్ పూర్తయిన పెండింగ్‌లో చూపడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన విద్యాశాఖ అధికారులు హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు.



సన్నాలపై ఆసక్తి చూపని మిల్లర్లు!

» జిల్లాలో సన్నరకం ధాన్యంపై మిల్లర్ల నిరాసక్తత
» కస్టం మిల్లింగ్ నిబంధనలు మార్చాలని విజ్ఞప్తి
» దొడ్డు రకం లాగా కేటాయింపులు చేస్తే నిబంధనల ప్రకారం బియ్యం అందించలేమని అధికారులకు వినతి

నిజామాబాద్, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో సన్నరకం ధాన్యం స్వీకరణకు మిల్లర్లు ఆసక్తి చూపడం లేదు. ఈ యేడు సన్నరకం ధాన్యం ఎక్కువగా రానుండటంతో నిబంధనలను సడలించాలని కోరుతున్నారు. కస్టం మిల్లింగ్ కింద నిబంధనల ప్రకారం బియ్యం రావని జిల్లా అధికారులతో పాటు రాష్ట్రస్థాయి అధికారులను కలిసి విజ్ఞప్తి చేశారు. శాఖ మంత్రి దృష్టికి కూడా తీసుకువెళ్లారు. నిబంధనలు సడలించి గ్యారంటీపై నిర్ణయం తీసుకున్న తర్వాతే ధాన్యాన్ని మిల్లులకు పంపించాలని కోరుతున్నారు. జిల్లా అధికారులు మాత్రం ప్రభుత్వం నుంచి నిబంధనలు విడుదల కాగా కొనుగోలుకు సిద్ధమవుతున్నారు. దసరా తర్వాత కొనుగోళ్లను చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మిల్లర్ల కేటాయింపులు కూడా ప్రభుత్వం నుంచి వచ్చే మార్గదర్శకాలకు అనుగుణంగానే కెపాసిటీని బట్టి కేటాయించేందుకు నిర్ణయం తీసుకున్నారు.

320పైగా మిల్లులకు కేటాయింపులు

జిల్లాలో ప్రతి సీజన్‌లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లకు కేటాయిస్తున్నారు. కస్టం మిల్లింగ్ చేసిన ఎఫ్‌సీఐకి బియ్యాన్ని అందిస్తున్నారు. ప్రతి సంవత్సరం రెండు సీజన్‌లు కలిపి సుమారు 12లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలోని 320పైగా మిల్లులకు కేటాయిస్తున్నారు. మిల్లింగ్ చేసిన తర్వాత ఎఫ్‌సీఐకి బియ్యాన్ని తరలిస్తున్నారు. జిల్లాలో కొన్నేళ్లుగా సన్నరకం వరి సాగు విస్తీర్ణం పెరుగుతోంది. దొడ్డురకం ఎక్కువగా సాగయ్యే జిల్లాలో నాలుగు ఏళ్లుగా సగానికి పైగా సన్నరకం సాగవుతోంది. సన్నరకం బియ్యానికి రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల్లో డిమాండ్ ఉండటంతో మద్దతు ధరకు మించి కొనుగోలు చేస్తున్నారు. ఈయేడు కూడా గడిచిన 20 రోజులుగా వరి కోతలు కొనసాగుతుండటంతో ఇతర ప్రాంతాల వ్యాపారులు వచ్చి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు.

జిల్లాలో 85 శాతానికి పైగా సన్నాల సాగు

ఈ సంవత్సరం జిల్లాలో 85 శాతానికి పైగా సన్నరకం వరి సాగైంది. జిల్లాలో మొత్తం 4లక్షల 29వేల ఎకరాల్లో వరిసాగు కాగా, 3లక్షల 60వేల ఎకరాలకు పైగా సన్నరకాలను రైతులు సాగు చేశారు. బోధన్ డివిజన్‌తో పాటు అన్ని డివిజన్‌లోనూ రైతులు సన్నరకాలను వేశారు. ప్రభుత్వం బోనస్ ప్రకటించడంతో ఎక్కువ మొత్తంలో రైతులు సన్నరకాలకు మొగ్గు చూపారు. క్వింటాలుకు 500 రూపాయల బోనస్ రానుండటం వల్ల రైతులంతా సన్నరకం వైపు మొగ్గు చూపడంతో సాగు విస్తీర్ణం బాగా పెరిగింది. ఇతర ప్రాంతాల వ్యాపారులు వచ్చి కొనుగోలు చేసిన ఇంత భారీగా ధాన్యం నిలువ ఉండే పరిస్థితులు జిల్లాలో ఉన్నాయి. గత సీజన్‌లకంటే భిన్నంగా ఈ దఫా సన్నరకం ధాన్యం ఎక్కువగా కొనుగోలు కేంద్రాలకు రానుంది. మిగతా సీజన్‌లలో దొడ్డురకాలు ఎక్కువగా వచ్చేవి. ఈ సంవత్సరం సన్నరకం సాగు పెరగడం వల్ల కొనుగోలు కేంద్రాలకు ఎక్కువగా రానుండటంతో రెండింటికి వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.

ముందస్తు స్వీకరణకు నిరాకరణ

ఈ దఫా కొనుగోలు కేంద్రాల్లో ఎక్కువగా సన్నరకం ధాన్యం కొనుగోలు చేయనుండటంతో వ్యాపారులు, మిల్లర్లు ముందస్తుగా తీసుకునేందుకు నిరాకరిస్తున్నారు. నెలరోజుల క్రితమే ధాన్యాన్ని తమకు కేటాయించవద్దని అధికారులను కోరారు. సన్నరకం ధాన్యం మిల్లులకు కేటాయిస్తే కస్టం మిల్లింగ్ నిబంధనల ప్రకారం బియ్యం రావని వారు విన్నవిస్తున్నారు. అధికారులకు విన్నవించడంతో పాటు తమ అసోసియేషన్ ద్వారా రాష్ట్ర పౌరసరఫరాల కమిషన్‌తో పాటు మంత్రులకు కూడా విన్నవించారు. సన్నరకాలపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దొడ్డురకం ధాన్యం కస్టం మిల్లింగ్ కింద మిల్లులకు కేటాయిస్తే క్వింటాలుకు 67కిలోల బియ్యాన్ని ఇవ్వాలి. అదే నిబంధనల ప్రకారం ధాన్యానికి అనుగుణంగా బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అందించాలి. ప్రతీ సంవత్సరం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఇదే నిబంధనలతో మిల్లర్లకు ఈ ధాన్యాన్ని కేటాయింపులను చేస్తున్నారు. ఈ సంవత్సరం కూడా అదే రీతిలో చేసేందుకు చర్యలు చేపట్టడంతో మిల్లర్లు నిరాకరిస్తున్నారు. సన్నరకం బియ్యం కస్టం మిల్లింగ్ చేస్తే నిబంధనల ప్రకారం 67 కిలోలు రావని వారు వివరిస్తున్నారు. క్వింటాలు సన్నరకం ధాన్యానికి 63 నుంచి 65 కిలోల మధ్యనే బియ్యం వస్తాయని వారు అధికారులకు ఇచ్చిన విజ్ఞప్తిలో తెలిపారు. కస్టం మిల్లింగ్ కింద ధాన్యాన్ని కేటాయిస్తే క్వింటాలుకు మూడు నుంచి నాలుగు కిలోలల వరకు తమకు నష్టం వస్తుందని వారు అధికారులకు వివరించారు. రైస్‌మిల్లర్ల అసోసియేషన్ ద్వారా జిల్లా అధికారులతో పాటు రాష్ట్ర అధికారులకు విజ్ఞప్తి చేశారు. సన్నరకాలపై నిర్ణయం తీసుకున్న తర్వాతే కేటాయింపులు చేయాలని వారు కోరారు.

సరస్వతీ రూపంలో అమ్మవారి దర్శనం



డ్రైఫ్రూట్స్ అలంకరణలో వాసవీమాత

నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 9: దేవిశరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు సరస్వతీ రూపంలో భక్తులకు దర్శన మిచ్చారు. సరస్వతీ రూపంలో దుర్గాదేవిని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి చేతిలో వీణా, అభయహస్తాన్ని అందిస్తున్నట్లుగా అలంకరించారు. పలు ప్రాంతాల్లో మంటపాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు మహా అన్నప్రసాద కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా కేంద్రంలోని ఖానాపూర్‌లో కొలువుదీరిన అమ్మవారిని సరస్వతీ రూపంలో అలంకరించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యువయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాదంలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రమేష్, మహేందర్, ఆది ష్, సందీప్, సాయి కుమార్, గంగా మహిపాల్, రాజు, అను పాల్గొన్నారు.

నేడు దుర్గాదేవి రూపంలో...

దేవీనవరాత్రి ఉత్సవాల్లో అతి ముఖ్యమైన రోజుగా భావించే దుర్గాదేవి రూపంలో అమ్మవారు గురువారం భక్తులకు దర్శనమివ్వనున్నారు. అమ్మవారు భక్తులను త్రిశూల ధరిణితో భక్తులు దర్శించుకోవడం వల్ల సకల కష్టాలు తొలగిపోయి అమ్మ అనుగ్రహం లభిస్తుందని భక్తులు భావిస్తారు. ఆలయాల్లో, మంటపాల్లో ప్రత్యేక పూజలతో పాటు ఛండీ హో మాలు నిర్వహిస్తారు. అమ్మవారికి తీపికరమైన నైవేద్యాలు సమర్పించడం తో పాటు మహా అన్నప్రసాదాన్ని నిర్వహించడం ప్రత్యేకంగా భావిస్తారు.

కన్నుల పండుగగా లక్ష్మీనారాయణ కల్యాణోత్సవం

నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 9: నగరంలోని దుబ్బ ప్రాంతంలోగల శ్రీమహాలక్ష్మి మందిరంలో నవరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కల్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో బుధవారం ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై లక్ష్మీనారాయణ విగ్రహాన్ని ఉంచి వేదపండితులు సంపత్‌కుమారాచార్య, గోవర్ధన కృష్ణమాచార్య మంత్రాలు పటించగా అర్చకులు రాజుగోపాలాచార్యులు, సేనాపతి శ్రీనివాసాచార్యులు కల్యాణ తంతును జరిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన మహా అన్నప్రసాదంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో అశోక్, సందీప్, సురేష్, రమేష్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 9: నగరంలో పలు డివిజన్‌లలో దేవి మండపాల నిర్వాహకులు నిర్వహించిన అన్నదానం, పూజా కార్యక్రమాలలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. బుధవారం ఆయన నగరంలోని పలు దేవిమండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో దేవినవరాత్రుల సందర్భంగా అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. తెలంగాణలో దసరా, దేవి నవరాత్రులకు ప్రత్యేక స్థానం ఉందని, చెడుపై సాధించిన విజయానికి గుర్తుగా దసరా జరుపుకోవడం, దసరాకు ముందు అమ్మవారి ఉత్సవాలను నిర్వహించి భక్తిశ్రద్ధలతో ఒక్కోరోజు ఒక్కో రూపంలో అమ్మవారిని పూజించడం జరుగుతుందన్నారు. అమ్మ ఆశీర్వాదంతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. అన్నదానాలలో పాల్గొని భక్తులకు ఎమ్మెల్యే స్వయంగా వడ్డించారు.



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్‌పాల్

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు

కోటగిరి, అక్టోబరు 9: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పండించిన ప్రతి పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు పేర్కొన్నారు. పోతంగల్ మండలంలోని హెగ్డోలిలో మార్క్‌ఫెడ్, విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో బుధవారం సోయా కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోయాపంటకు ప్రభుత్వం క్వింటాలుకు 4892 రూపాయల గిట్టుబాటు ధర కల్పించిందన్నారు. సోయా పం డించిన రైతులు కొనుగోలు కేంద్రానికి తమ పంటల ఉత్పత్తులను తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను దశలవారిగా నెరవేరుస్తుందన్నారు. ఇప్పటికే 60 శాతం మంది రైతులకు రుణమాఫీ అయిందన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు, డీసీసీబీ డైరెక్టర్ శాంతేశ్వర్ పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు, నాయకులు శంకర్ పటేల్, శంకర్ పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

ఇందల్వాయి, అక్టోబరు 9: మండల కేంద్రంలోని ఇందల్వాయి లక్ష్మీనర్సింహా ఆలయం వద్ద బుధవారం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ధర్మారం గ్రామానికి చెందిన జమాపల్లి లక్ష్మి, ప్రకాశ్, సురేష్‌లకు తీవ్రగాయాలయ్యాయి. బతుకమ్మ పండుగ కోసం గునుక పువ్వు తీసుకువచ్చేందుకు ధర్మారం నుంచి ఇందల్వాయి వెళ్తున్న వీరి వాహనాన్ని ఎదురుగా వస్తున్న తలారి భూపతి అనే వ్యక్తి అజాగ్రత్తగా వాహనం నడుపుతూ వీరిని ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుందని అన్నారు. ఢీకొట్టిన వెంటనే ముగ్గురు కింద పడగా లక్ష్మి తలకు బలమైన గాయాలైనట్లు ఎస్సై మనోజ్‌కుమార్ తెలిపారు. లక్ష్మి పరిస్థితి విషమంగా ఉందని మరో ఇద్దరి యువకులకు తీవ్ర గాయాలైనట్లు ఎస్సై తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మోర్తాడ్, అక్టోబరు 9: మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి 79మంది మహిళలకు కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. సమావేశంలో తహసీల్దార్ సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ బద్దం అశోక్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు బూత్‌పురం మహిపాల్, నవీద్, గడ్డం అనిల్, తీగెల సందీప్, మండల బీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రెంజల్ : మండలంలోని గ్రామాలకు చెందిన 11 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను బుధవారం తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొబిన్‌ఖాన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల పెన్నిధి సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాములు, జావీదోద్దీన్, బాబు, రవి, మోహన్, శ్రీను, కార్తీక్, కిరణ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో సిమెంట్ బేంచీల వితరణ

కమ్మర్‌పల్లి, అక్టోబరు 9: మండంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన గణేష్ ఎలక్ట్రికల్ తనతల్లిదండ్రుల పెసరి గంగారాం, ఆశమ్మల జ్ఞాపకార్థం 12 సిమెంట్ సిట్టిగ్ బేచీలను వితరణ చేశారు. స్థానిక పోలీస్టేషన్, తహసీల్దార్ కార్యాలయం, ఆర్టీసీ బస్టాండ్ బసీరాబాద్ ఐటీఐ, మార్కెట్ కమిటి కార్యాలయంతో పాటు బషీరాబాద్ గ్రామంలో ప్రదన వీదుల్లో ఈ బెంచీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దాత గణేష్ తోపాటు మార్కెట్ కమిటి చైర్మన్ పాలెపు నర్సయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకెట రవి, తిప్పిరెడ్డి శ్రీనివాస్, అబ్దుల్ రఫీ, అశోక్, సింగిరెడ్డి శేఖర్, మారయ్య, జైడి శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

కోటగిరి, అక్టోబరు 9: 108 అంబులెన్స్ ద్వారా రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా మేనేజర్ శ్రీకాంత్ సూచించారు. మండల కేంద్రంలో 108 వాహనాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి వాహనపరంగా ఏమైనా ఇబ్బందులున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా 24 గంటల పాటు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆసుపత్రికి తీసుకువెళ్లడంతో పాటు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషిచేయాలని సూచించారు. 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడికి సన్మానం

రెంజల్, అక్టోబరు 9 : మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు గోవర్ధన్ పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికవడంతో గ్రామానికి చెందిన నాయకులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు గోవర్ధన్ ఉపాధ్యాయ వృత్తిలో కీలకబాధ్యతలు వహిస్తూ పీఆర్‌టీయూ కార్యవర్గంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎంపికవడం గర్వకారణమని వారన్నారు. ఇలాంటి మరిన్ని ఉన్నతమైన పదవులు అదిరోహించి గ్రామానికి పేరు తేవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ, నాయకులు నితిన్, వికార్ పాషా, సాయిలు, గంగారాం, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో కాన్షీరామ్ వర్ధంతి

సుభాష్‌నగర్, అక్టోబరు 9: ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కాన్షీరాం వర్ధంతిని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని డీఎస్పీ పార్టీ కార్యాలయంలో కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ మాట్లాడుతూ అనగారిన వర్గాలను అధికారంలోకి తీసుకురావడానికి కాన్షీరాం జీవిత కాలం పోరాడారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు ప్రేమ్, జిల్లా కమిటీ సభ్యుడు ప్రశాంత్, రమేష్ పాల్గొన్నారు.

రుద్రూరు : మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ వర్ధంతి వేడుకలను బుధ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్య క్రమంలో బీఎస్పీ బాన్సువాడ అసెంబ్లీ ఇన్‌చార్జి నీరడి ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి దాసరిశ్యామ్, రుద్రూరు మండల అధ్యక్షుడు గౌతమ్ కాంబ్లే, ఉపాధ్యక్షులు పవన్, వర్ని అధ్యక్షులు నాంరాము పాల్గొన్నారు.

ముప్కాల్: బాల్కొండ మండల కేంద్రంలో కాన్షీరాం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బుధవారం బాల్కొండ నియోజకవర్గ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాల లింగన్న, కల్లెం బోజారెడ్డి, గంగాప్రసాద్, మట్ట రాజేశ్వర్, సల్ల నర్సయ్య పాల్గొన్నారు.

పీఆర్‌టీయు రాష్ట్ర కార్యవర్గంలో చోటు

డొంకేశ్వర్, అక్టోబరు 9: పీఆర్‌టీయూ 35వ రాష్ట్ర సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో డొంకేశ్వర్ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యవర్గంలో చోటు దక్కింది. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా సుభాష్, పురుషోత్తం, నరేష్‌కుమార్, సంతోష్ నియమితులయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పీటర్ రాజు, మహే ష్‌లు రాష్ట్ర కార్య వర్గంలో ఎన్నికయ్యారు. వీరిని మండల అధ్యక్షుడు సన్మానించారు.

రూ.లక్షతో పాటు తులం బంగారం ఇవ్వాలి

● ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



వేల్పూర్‌లో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వేముల

వేల్పూర్, అక్టోబరు 9: కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.లక్షతో పాటు తులం బంగారం ఇవ్వాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం వేల్పూర్ రైతువేదికలో అయన మాట్లాడుతూ తులం బంగారం మాట నిలబెట్టుకోలేదన్నారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం నెలకొంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీని గుర్తుచేశామని ఎమ్మెల్యే శాంతింపజే శారు.

ముప్కాల్: కేసీఆర్ కళ్యాణలక్ష్మీ షాదిముబారక్ ప్రవేశపెట్టినట్టు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం బాల్కొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో షాదిముబారక్ రూ.లక్ష కళ్యాణలక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీన్ రెడ్డి, ముస్కు భూమేశ్వర్, తహసీల్దార్ శ్రీధర్ పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : తులం బంగారం ఇస్తామన్న హామీలప్రకారం ఇవ్వాలని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కోరారు. బుధవారం కమ్మర్‌పల్లి మండలకేంద్రంలోని రైతువేదికలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 80 మంది లబ్దిదారులకు లక్ష నూటపదహారు రూపాయల చొప్పన మంజూరైన చెక్కులను కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న,మండలంలోని కమ్మర్‌పల్లి, చౌట్‌పల్లి, కోనాసముందర్, కోనాపూర్ రైతు సహకారసంఘాల చైర్మన్ లతో కలిసి పంపిణీ చేశారు. కాగా కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణిలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై సీఎం రేవంత్ రెడ్డి ఫోటో ఎందుకు పెట్టలేదని పలువురు కాంగ్రెస్ నాయకులు, ఎంఎంసీ చైర్మన్ పాలెపు నర్సయ్య అధికారులను ప్రశ్నించారు. వారి నుంచి ఎలాంటి సమాధానం రాకపోగా ఎమ్మెల్యే ప్రశాంత్ పరిశీలించి తనఫొటో కూడా లేదని అందరి ఫొటోలు పెట్టాలని అధికారులకు సూచించడంతో సమస్య సద్దుమనిగింది.

హామీలన్నీ అమలు చేస్తున్నాం

● బాల్కొండ ఎమ్మెల్యే ఆరోపణలు అర్థరహితం

● జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి

నిజామాబాద్ అర్బన్, అక్టో బరు 9: గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ ప్రభుత్వ సం క్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు ప్రతీ పథకం అందే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి ముందుకు వెళ్తున్నారని, ఎన్నికలకంటే ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న చివరి రెండు సంవత్సరాలు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పెండింగ్‌లో పెడితే కాంగ్రెస్ ప్రభుత్వం చెక్కులను మంజూరు చేస్తుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. కానీ బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి తులం బంగారం ఏది అని ప్రశ్నించడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా చివరి రెండు సంవత్సరాలు ఎందుకు షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులు దాదాపు 40వేల కోట్ల వరకు పెండింగ్‌లో ఉంచారని అప్పుడు మాట్లాడని ప్రశాంత్‌రెడ్డి ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కోక్కటికిగా నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను ఎక్కడి కక్కడ నిలదీయాలని కాంగ్రెస్ నాయకులకు మానాల పిలుపునిచ్చారు.

డెంగ్యూతో యువకుడి మృతి

● రాంపూర్‌లో విషాదఛాయలు

డిచ్‌పల్లి, అక్టోబరు 9 : నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన వెంకనోళ్ల ఓంకార్ (22) అనే యువకుడు బుధవారం డెం గ్యూబారిన పడి మృతిచెందాడు. ఓంకార్ హైదరాబాద్‌లో డిగ్రీ చదువుతున్నాడు. జ్వరం రావడంతో ఇటీవలే స్వగ్రామానికి ఇంటికి వచ్చాడు. దీంతో కుటుంబసభ్యులు ఓంకార్‌ను చికిత్సనిమిత్తం గత సోమవారం నిజామాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. రక్తపరీక్షలు చేయించగా ప్లేట్ లెట్స్ తగ్గిపోయాయని వైద్యులు తెలిపారు. వెంటనే హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని సూచించడంతో.. కుటుంబసభ్యులు అతన్ని మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. అయితే అప్పటికే పరిస్థితి విషమించడంతో బుధవారం తెల్లవారుజామున ఓంకార్ మృతి చెందాడు. తల్లిదండ్రులకు ఒక్కగానొక్క కొడుకైన ఓంకార్ మృతిచెందడంతో స్వగ్రామమైన రాంపూర్‌లో విషాదచాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యులు, బంధువులు గుండెలవిసేలా రోదించడం గ్రామస్తులతో కంటతడి పెట్టించింది.



విద్యార్థి ఓంకార్

● ఒకే గ్రామంలో ఇద్దరి మరణాలు..

మరొకరు ఆస్పత్రిలో..

రాంపూర్ గ్రామాన్ని జ్వరాలు పట్టి పీడిస్తున్నాయి. ఒక్క గ్రామంలోనే వారం రోజుల వ్యవధిలో ఇద్దరు మృతిచెందడాన్ని బట్టి చూస్తే.. పరిస్థితి తీవ్రత ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. దీనికి తోడు గ్రామానికి చెందిన మరో యువకుడు సైతం డెంగ్యూ బారిన పడి ఆస్పత్రి పాలయ్యాడు. ఇలా రాంపూర్ గ్రామంలోనే ఓ యువతీ ఓ యువకుడు మరణించడంతో.. గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. గ్రామంలో పారిశుధ్య వ్యవస్థ అస్తవస్తంగా ఉండడం.. మురుగుకాలువల్లో అపరిశుభ్రత వల్ల దోమల బెడద విపరీతంగా ఉంది. ఇంత జరుగుతున్నా.. అధికారులు ఎవరూ ఇటు వైపు కన్నెత్తి చూసినా పాపాన పోవడం లేదు. ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి.. గ్రామంలో వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

● తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి

డొంకేశ్వర్, అక్టోబరు 9 : దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి అన్నారు. బుధవారం డొంకేశ్వర్ మండల కేంద్రంలోని సొసైటీ ఆధ్వర్యంలో రుణం ద్వారా మంజూరైన గిరి అవులను, మహిళలకు కుట్టుమిషన్లు, బైకులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే సోయా వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ అవుల యొక్క విశిష్ఠతను రైతులకు తెలిపారు. డొంకేశ్వర్ సొసైటీ ఆధ్వర్యంలో అవులను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినందుకు ముందుకు వచ్చిన పాలకవర్గాన్ని అభినందించారు. రైతులకు ఎరువులు కావల్సిన వస్తే సొసైటీల ద్వారానే కొనుగోలు చేయాలని సూచించారు. ప్రైవేటు ట్రెడర్స్ దగ్గరకు వెళ్ళి అదనంగా డబ్బులు చెల్లించి రైతులు నష్టపోవద్దని తెలిపారు. డొంకేశ్వర్ మండలంలో మార్కెట్ నిధులతో 11 గ్రామాలలో ఎక్కడైనా పెద్ద గోదామును నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని చైర్మన్ భరత్‌రెడ్డి ఆయన కోరారు. కార్యక్రమంలో చైర్మన్ భరత్‌రెడ్డి, మంగి రాములు, మహరాజ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తాం : ఆర్ఎం



ఆర్మూర్ ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలిస్తున్న ఆర్ఎం జానీరెడ్డి

పెర్కిట్, అక్టోబరు 9: పట్టణంలోని ఆర్టీసీ ప్రాంగణాన్ని ఆర్ఎం జానీరెడ్డి బుధ వారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు అందు తున్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు ఆర్టీసీ మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందిస్తుందని ఆర్టీసీని ప్రజలు అదరించా లని ఆర్ఎం జానీరెడ్డి ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో డిపోమే నేజర్ సి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా మహాలక్ష్మి ట్రస్టు ఎన్నికలు

బోధన్‌రూరల్, అక్టోబరు 9: మహాలక్ష్మి ట్రస్టు బోధన్ గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక బుధవారం ఉత్కంఠ భరితంగా సాగింది. గ్రామ కమిటీలో ఉన్న కుల సంఘాల సభ్యులతో ఎన్నికలు హోరాహోరీగా కొనసాగాయి. ఎన్నికల్లో గంగాధర్ రావు పట్వారీ, ప్రత్యర్థి అభ్యర్థి రుద్ర సత్యనారాయణపై ఆరు ఓట్ల తేడాతో విజయం సాధించారు. గంగాధర్ రావు పట్వారీకి 36ఓట్లు రాగా రుద్ర సత్యనారాయణకు 29ఓట్లు వచ్చాయని ఎన్నికల అధికారులు తెలిపారు. నూతన కమిటీ ఎన్నికల్లో మాజీ డీసీసీబీ చైర్మన్ గంగాధర్ రావు పట్వారీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రుద్ర సత్యనారాయణ ఎన్నికల బరిలో నిలిచారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగగా మధ్యాహ్నం అనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగింది. ఈ ఎన్నికల్లో గంగాధర్ రావు పట్వారీ విజయం సాధించారు. గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.

పెంటాఖుర్దులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బోధన్‌రూరల్, అక్టోబరు 9: బోధన్ మండలంలోని పెంటాఖుర్దు ప్రభుత్వ పాఠశాలలో బుధవారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చదువులమ్మ చెట్టు నీడలో మరోమారు పూర్వ విద్యార్థుల ఆత్మీయత అందరిని ఆకట్టుకుంది. 1999-2000 సంవత్సరంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. బోధన్ నియోజకవర్గం సాలూర మండలంలోని కొప్పర్తి గ్రామ శివారులోని కల్యాణ మండపంలో పెంటాఖుర్దు పాఠశాల పూర్వవిద్యార్థులు వారి కుటుంబసమేతంగా విచ్చేసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి విద్య నేర్పిన గురువులను ముఖ్యఅతిథులు ఆహ్వానించి సన్మానించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు శ్రీనివాస్ రావు, దుర్గారావు, రామరాజు, బాలత్రిపురదేవి, భాస్కర్, విఠలేశ్వర్, నారాయణ, రామకృష్ణ, జ్యోతి, రేణుక పాల్గొన్నారు.

సరస్వతీ మాత అమ్మవారి దర్శనం

పెర్కిట్, అక్టోబరు 9: దేవి నవరాత్రులలో భాగంగా ఏడోరోజు సరస్వతి మాత దర్శనంతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం పట్టణంలోని పవర్‌యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో సభ్యులు, విగ్రహదాత సుమన్ పాల్గొన్నారు.

దుర్గామాత మండపంలో సామూహిక అక్షరాభ్యాసం

నవీపేట, అక్టోబరు 9: మండల కేంద్రంలోని జైభవాని దుర్గామాత మండపంలో బుధవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 7వ రోజున బుధవారం అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించి వారికి పలకలు, నోట్‌పుస్తకాలు, పెన్నులు అందజేశారు.

భీమ్‌గల్‌లో వెన్నెముద్దల బతుకమ్మ

భీమ్‌గల్, అక్టోబరు 9: పట్టణ కేంద్రంలోని అయ్యప్పనగర్ కాలనీలో మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నెప్రేమలత సురేందర్ ఆధ్వర్యంలో బుధవారం వెన్నె ముద్దల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అలరించిన బతుకమ్మకు ఎనిమిది రోజుల నెయ్యి బెల్లం నువ్వు లతో కలిపి నైవేద్యం సమర్పించి మహిళలు కోలాటాలతో ఆటపాటలతో అలరించారు. మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, మున్సిపల్ మెప్మా సిబ్బంది, అయ్యప్ప కాలనీవాసులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని కొలిప్యాక్, జక్రాన్‌పల్లి గ్రామాలలో బతుకమ్మ సంబరాలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మలను తీసుకువెళ్ళి బతుకమ్మ పాటలు పడుతూ నృత్యాలు చేశారు. స్థానిక చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో వీడీసీసభ్యులు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

జవహర్ నవోదయలో దరఖాస్తులకు ఈనెల 30 చివరితేదీ

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 9: 2025-26 విద్యాసంవత్సరానికి గాను జవహర్ నవోదయ విద్యాలయ నిజాంసాగర్‌లో ఖాళీగా ఉన్న 9వ తరగతి, ఇంటర్మీడియెట్ మొదటిసంవత్సరం ప్రవేశ పరీక్షల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 30 చివరితేదీ అని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వి.దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తరగతి, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆంధ్రజ్యోతి దినపత్రికకు యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు మరియు ప్రజలకు, అధికారులకు, తోటి ఉద్యోగులకు
బతుకమ్మ, దసరా, దీపావళి
శుభాకాంక్షలు
అభినందనలతో...
అలుక కిషన్
TGO జిల్లా అధ్యక్షులు
ఉద్యోగ JAC చైర్మన్
చిట్టి నారాయణరెడ్డి
TNGO's జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్
నేతికుంట శేఖర్
TNGO's జిల్లా ప్రధాన కార్యదర్శి
ఉద్యోగ JAC ప్రధాన కార్యదర్శి


ఆనంది హాస్పిటల్
సామాన్యులకు అందుబాటులో కార్పొరేట్ వైద్యసేవలు
డా॥ వేమూరి గీతేష్
MBBS Gen.Physician
మా ప్రత్యేకతలు
• జనరల్ మెడిసిన్ • షుగర్ • డెంగ్యూ,
• జనరల్ సర్జరీ • ఫిట్స్ (మూర్ఛ) • మలేరియ
• బి.పి. • విరేచనాలు • పక్షవాతం
మొదలగు అన్ని సమస్యలు చూడబడును
పురుగుల మందులు సేవించిన వారికి, పాముకాటుకు గురైన వారికి ప్రత్యేక చికిత్స చేయబడును
తేలు నరేష్
మేనేజ్మెంట్
రెంజర్ల శ్రీకాంత్
మేనేజ్మెంట్
ప్రతి సోమవారం OP ఉచితంగా చూడబడును
24x7 ఎమర్జెన్సీ సేవలు అందించబడును.
పోస్ట్ ఆఫీస్ ప్రక్కన, అంబేద్కర్ చౌరస్తా, నందిపేట్.
Ph : 8333 857 257, 8143 757 257



ఆధ్య హాస్పిటల్
డా॥ ఎస్. మహేష్
MBBS, FEM (Emergency Medicine)
జనరల్ ఫిజిషియన్ & ఎమర్జెన్సీ మెడిసిన్
తిమ్ముల పోశెట్టి బిల్డింగ్, నందిగుడి వెనుకల, నందిపేట్.
సెల్: 7989331642, 7670877130
✤ నిమోనియా ✤ అస్తమా, ఫిట్స్ ✤ మలేరియా ✤ టైఫాయిడ్
✤ డెంగ్యూ ✤ మలబద్ధకం ✤ విరేచనాలు ✤ పసిరికలు
✤ జ్వరం ✤ దద్దుర్లు రావడం ✤ మూత్రంలో చీము మరియు రక్తం రావడం అన్నిరకాల వ్యాధులకు ప్రత్యేక చికిత్స చేయబడును
✤ ఐ.సి.యూ ✤ జనరల్ వార్డ్
✤ ఫార్మసీ ✤ సెంట్రల్ ఆక్సిజన్
✤ ఫోటోథెరపి ✤ వార్మర్
✤ ఎన్.ఐ.సి.యూ ✤ ల్యాబ్
✤ నెబులైజర్
నాగుర్ల వివేక్
మేనేజ్మెంట్
గుండంపల్లి భూమేష్
మేనేజ్మెంట్
24/7 Emergency Services


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మంతెన సూర్యరావు
తహసీల్దార్
కలెక్టరేట్ ఏవో, నిర్మల్
జిల్లా ప్రజలకు, రైతులకు,
బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు
గుగ్లోత్ సురేందర్
సైంటిస్ట్ ఈ / అడిషనల్ డైరెక్టర్, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్ & క్లయిమెంట్ చేంజ్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా
నామెవార్ చందు
ఏఈఈ, ఇరిగేషన్
ఐతె రవి కుమార్
ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్
సాదు సురేందర్
కానిస్టేబుల్
చిదోల్ల మోహన్
పీఆర్, కార్యదర్శి
మారంపల్లి


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, రైతులకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, అధికారులకు,
బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు
ఉంగర్ల భూమన్న
మచ్చర్ల
మంగ్లారపు జగదీశ్వర్
మచ్చర్ల
దశరథ్
దత్తాపూర్ (ఇశ్రాయిల్)
ప్రశాంత్
పచ్చలనడ్కుడ


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆంధ్రజ్యోతి దినపత్రికకు యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు మరియు ప్రజలకు, రైతులకు, అధికారులకు, టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు
బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు
తెలుగుదేశం
దేగాం యాదగౌడ్
నిజామాబాద్ పార్లమెంటరీ అధ్యక్షులు
బొబ్బ నర్సింహారావు
టీడీపీ వాణిజ్య విభాగం
జిల్లా అధ్యక్షులు


ఆంధ్రజ్యోతి దినపత్రికకు
22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
డా॥ విశారదన్ మహారాజ్
రాష్ట్ర అధ్యక్షులు, ధర్మసమాజ్ పార్టీ
ఆంధ్రజ్యోతి దినపత్రికకు యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు మరియు
జిల్లా ప్రజలకు, రైతులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు
మంగ్లారపు మహిపాల్
జిల్లా అధ్యక్షులు, ధర్మసమాజ్ పార్టీ
నిజామాబాద్


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆంధ్రజ్యోతి దినపత్రికకు యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మరియు
జిల్లా ప్రజలకు, రైతులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
బతుకమ్మ, దసరా, దీపావళి
శుభాకాంక్షలు
అభినందనలతో...
నిజామాబాద్ నగర ప్రజలు


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షరమే ఆయుధంగా పేదల పక్షాన నిరంతర ప్రయాణం చేస్తూ... నిజమైన జర్నలిజానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తున్న సామాన్యుల గొంతుక ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు .. మరియు మండల ప్రజలకు, రైతులకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, అధికారులకు, మహిళలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల
శుభాకాంక్షలు
అభినందనలతో...
సుద్దులం గ్రామ ప్రజలు


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మండల ప్రజలకు, రైతులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు
బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు
కర్నిక్ బీఈడి కాలేజ్-కామారెడ్డి
కాటిపల్లి రవీందర్ ఎడ్యుకేషన్ కాలేజ్ ఆఫ్ నిజామాబాద్
నిషిత కళాశాల - నిజామాబాద్
శ్రీ రాఘవేంద్ర విద్యాలయం-ఆర్మూర్
ప్రియదర్శిని ఎడ్యుకేషన్ కళాశాల ఆఫ్ ఆర్మూర్
ఎస్.పి.ఆర్ కళాశాల - డిచ్‌పల్లి


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆంధ్రజ్యోతి దినపత్రికకు యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు మరియు ప్రజలకు, అధికారులకు, తోటి ఉద్యోగులకు
బతుకమ్మ దసరా, దీపావళి శుభాకాంక్షలు
శ్రీనివాస్
డీఎల్‌పీవో, నిజామాబాద్
పి. యోహాన్
స్పెషల్ ఆఫీసర్, డిచ్‌పల్లి
ఆకుల రవీందర్
ఎండీవో, డిచ్‌పల్లి
గడ్డం శ్రీనివాస్ గౌడ్
ఎంపీవో, డిచ్‌పల్లి
మల్లేష్
సీఐ, డిచ్‌పల్లి
ఎండి షరీఫ్
ఎస్ఐ, డిచ్‌పల్లి
స్టీఫెన్
ఎక్సైజ్ సీఐ, ఆర్మూర్
సంతోష్
రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, డిచ్‌పల్లి
గోపి
సీహెచ్‌సీ డీఈవో
కిషన్ రావు
ఈవో, నడిపల్లి
సాయిలు
ఏఈ, ట్రాన్స్‌కో, డిచ్‌పల్లి
సత్యం
ఎస్ఐ 2, డిచ్‌పల్లి
తారాచంద్ నాయక్
విండో చైర్మన్ - రాంపూర్
ఐడీసీఎంఎస్ చైర్మన్, నిజామాబాద్
భాస్కర్
తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం
జాయింట్ సెక్రెటరి
సూపరింటెండెంట్, తెలంగాణ యూనివర్సిటీ
సాయిగౌడ్
తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం
రాష్ట్ర ఉపాధ్యక్షులు
అసిస్టెంట్ రిజిస్ట్రార్, తెలంగాణ యూనివర్సిటీ
వినోద్ కుమార్
తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం
రాష్ట్ర ఉపాధ్యక్షులు
ఏఈ, తెలంగాణ యూనివర్సిటీ


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మండల ప్రజలకు, రైతులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు
బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు
డిచ్‌పల్లి మండల కేంద్రానికి కూతవేటు దూరంలో
ఉన్న రెయింబో వెంచర్ 21 ఎకరాలతో టౌన్‌షిప్‌తో పాటు ముందర త్రీస్టార్ హోటల్
దసర పర్వదినం సందర్భంగా 50 ప్లాట్స్ విత్ ఫర్నీచర్, ఎమినిటీస్ కల్పిస్తున్నాము.
ప్లాట్ దసరా రోజు బుక్ చేసుకున్న వారికి 35 లక్షల రూపాయిలకే ఇవ్వడం జరుగుతుంది.
ఆసక్తి గల వారు సంప్రదించగలరు
రెయింబో వెంచర్స్
డిచ్‌పల్లి (ఆర్.ఎస్), సీఎంసీ హాస్పిటల్ ప్రక్కన.
సెల్: 9908230305